# సాంప్రదాయ ఆటలే చిన్నారుల ఆరోగ్యం

- చిన్నారులు ఫోన్ చూస్తూ సరదా ఆటలు కోల్పోతున్నారు
- అన్ని కలగలసిన పండుగ సంక్రాంతి
- ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య



చిన్నారులతో పటాలు ఎగరవేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, శ్రీరాం చినబాబు

**జగ్గయ్యపేట జనవరి 15 (ఆంధ్రప్రభ)** సాంప్రదాయమైన ఆటలు చిన్నారుల మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు, సంక్రాంతి పండుగ పర్వదినోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ యువ నేత శ్రీరాం ధనుంజయ చినబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, చిన్నారులతో కలిసి గాలిపటాలు ఎగరవేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య పాల్గొన్నారు, పట్టణం లోని బుద్ధ విహార్ నందు చిన్న పిల్లలతో గాలి పటాలు ఎగురవేసి సంతోషం వ్యక్తం చేస్తూ చిన్ననాటి జ్ఞాపకాలను టిడిపి నాయకులతో కలిసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ ఇప్పుడైతే పిల్లలు ఎప్పుడు చూసిన ఫోన్లో గేమ్స్ ఆడుతూ అసలైన సరదా ఆటలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసలు సంక్రాంతి అంటే గుర్తుకు రావలసినవి రంగు రంగుల ముగ్గులు, బసవన్న నృత్యాలు, అమ్మమ్మ తాతయ్యల ఇల్లు, పిండి వంటలు, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ అనురాగాలతో జరుపుకునే పండుగ అన్నారు.అని ఇవన్నీ ఇప్పుడు చిన్నగా మన నుంచి దూరమైపోతున్నాయని అన్నారు.పిల్లలు జంక్ ఫుడ్ తినేదానికన్న హోం ఫుడ్స్ అలవాటు చేయాలని, ఫోన్ గేమ్స్ కాకుండా బయట ఆడే ఇలాంటి సరదా ఆటలు ఆడించే ప్రయత్నం చేయాలని మానసికంగా కూడా ఎదుగుదల ఉంటు ందని సైన్స్ ద్వారా కూడా నిరూపితమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో మైనేని రాధ, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు స్థానికులు పాల్గొన్నారు.

## పరీక్ష పే చర్చ కార్యక్రమంలో 'చిలుకూరి వారి గూడెం'

**అప్పిడి సుబ్బారెడ్డి జెడ్పీహెచ్ హైస్కూల్‌కు అరుదైన గౌరవం**



ఉపాధ్యాయుడు రత్నా కమల్, విద్యార్థి కృష్ణ

**మైలవరం,జనవరి:-15(ఆంధ్రప్రభ)** చిలుకూరి వారి గూడెం అప్పిడి సుబ్బారెడ్డి జడ్పీహెచ్ హై స్కూల్ ఉపాధ్యాయుడు, విద్యార్థికి అరుదైన గౌరవం లభించింది. ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడి చర్చించే సువర్ణావకాశం కలిగింది.

ఈనెల 16 నుంచి 19 వరకు ముంబైలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలలో ఒత్తిడినీ జయించటం ఎలా అనే అంశంపై పరీక్షపే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ నికలిసి చర్చించే అవకాశం మైలవరం మండలం చిలుకూరు వారి గూడెం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న యుటిఎఫ్ నాయకులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం.రత్నకమల్ బాబు, పదో తరగతి విద్యార్థి యు.కృష్ణ మనోహర్‌లు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్థలదాతలు అప్పిడి సత్యనారాయణ రెడ్డి, చిలుకూరి రామిరెడ్డి, పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

**తిరువూరు, జనవరి 15(ఆంధ్రప్రభ):** స్థానిక సుందరయ్య కాలనీలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. సీపీఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్, సైకిల్స్ స్లో, మోకులాగుట తదితర పోటీలు నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరూ కమ్యూనిటీ హాల్ వద్దకు చేరి సంక్రాంతి సంబరాలలో సందడి చేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ వేళ యువత కోడిపందాలు, పేకాట వంటి జూదాల వైపు వెళ్లకుండా సాంప్రదాయ క్రీడల వైపు దృష్టి మళ్లించడమే లక్ష్యంగా గత కొన్నేళ్లుగా సుందరయ్య కాలనీలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం మహిళా సంఘం నాయకురాలు పంతంగి తులసీరాణి తెలిపారు.

## ఈవీఈ ఓపెన్ విన్నర్స్‌గా తాడేపల్లి, జి.కొండూరు

**విజయవాడ రూరల్, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఈడా వేదాద్రి ఇంజనీర్స్ (ఈవీఈ) ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కొత్తూరు తాడేపల్లి, జీ కొండూరు జట్లు సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో విజేతలుగా నిలిచాయి. సంక్రాంతి పండుగ సమయంలో యువత కోడి పందేలు, జూదానికి దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్, ఇంజనీర్ ఈడా వేదాద్రి 12 ఏళ్లగా ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. చివరి రోజైన బుధవారం ఫైనల్స్ నిర్వహించారు.

ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ చైర్మన్ ఈడా వేదాద్రి, కుటుంబ సభ్యులతోపాటు మిత్రులు కారంపూడి శ్రీనివాసరావు, పలగాని గువయ్య, చనుమోలు రాజి, కోనేరు శ్రీకాంత్, అంకెం విష్ణు చైతన్య విజేతలకు బహుమతులను అందజేశారు. వేదాద్రి మాట్లాడుతూ, ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీలలో స్పందన లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బ్యాడ్మింటన్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థుల కు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## సంక్రాంతి వేడుకల్లో యువ నేతల సందడి

**వేడుకల్లో పాల్గొన్న యువనాయకులు శ్రీరాం కృష్ణ నిహార్, శ్రీరాంకృష్ణ పవన్, శ్రీరాంకృష్ణ సిద్ధార్థ రాయ,**



**జగ్గయ్యపేట జనవరి 15 (ఆంధ్రప్రభ)** సంక్రాంతి వేడుకలలో శ్రీరాం వంశికులు యువ నాయకులు శ్రీరాం కృష్ణ నిహార్, శ్రీరాంకృష్ణ పవన్,శ్రీరాంకృష్ణ సిద్ధార్థ లు సందడి చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం వద్ద నుండి వివిధ ఆధ్యాత్మిక సేవ, సేవా సంస్థలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రలో శ్రీరాం యువ నాయకులు శ్రీరాం కృష్ణ నిహార్, శ్రీరాంకృష్ణ పవన్,శ్రీరాంకృష్ణ సిద్ధార్థ లు పాల్గొన్నారు. పలువురు స్థానికులు యువకులు ప్రముఖులు యువ నేతలను పలకరిస్తూ వారితో ఫోటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు.

## అయ్యప్పస్వామి మందిరంలో జ్యోతుల ఉత్సవం



**సత్యనారాయణపురం, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** దుర్గాపురం అయ్యప్పస్వామి మందిరంలో మకర సంక్రాంతి పురస్కరించు కుని జ్యోతుల ఉత్సవం కనులపండువగా జరిగింది. బల్లెం పూర్ణయ్య గురుస్వామి స్వామివారికి విశేషంగా పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయంలో జ్యోతులు వెలిగించి జ్యోతుల ఉత్సవం చేశారు.పెద్ద ంసఖ్యలో భక్తులు , మహిళలు పాల్గొని జ్యోతులు వెలిగించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.


**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.
మచిలీపట్నం శాఖ: డోర్ నెం. 11/136, చమ్మనగిరిపేట, 1వ అంతస్తు, మునిసిపల్ కార్యాలయం, లేన్ ప్రక్కన, మచిలీపట్నం మెయిన్ రోడ్, ఆంధ్రప్రదేశ్-521001.
విజయవాడ శాఖ: 59ఎ-1-3, 3వ అంతస్తు, బర్గర్ కింగ్ పైన, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, రెవిన్యూ వార్డు-8, ఆర్.ఎస్.నెం. 131/2, ఎన్‌హెచ్-16, మెయిన్ బెంజ్ సర్కిల్ రోడ్, విజయవాడ- 500008

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేది (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించుటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్‌ఎఫ్‌ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటారు (ల) యొక్క పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్ 51210000021 మచిలీపట్నం శాఖ ) రాజు సీలం (రుణగ్రహీత) రమాదేవి సీలం (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 5,63,680.00 | 132 చ.గ.లు లేదా 110.35 చ.మీ.ల విస్తీర్ణం, ఇంటి స్థలములో ఆర్‌సిసి డాబా ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్ డోర్ నెం. 6-8 (పాత), 2-7 (కొత్త) హరిజన వాడ, గూడూరు-తుమ్మలపాలెం ఏరియా, వార్డు నెం.09, తుమ్మలపాలెం క్రిష్ణా-521156, ఆంధ్రప్రదేశ్. **సరిహద్దులు: తూర్పు:** రాజవీధి, **పడమర:** పాండుల రాఘవరావు ఇల్లు, స్థలము, **ఉత్తరం:** చిన్నందాసు ఇల్లు, స్థలము, మరియు **దక్షిణం:** చిన్న బాలయ్య ఇల్లు, స్థలము. |
| 2. | (లోన్ కోడ్ 20000002731 విజయవాడ శాఖ ) లేట్ సత్యనారాయణ జొన్నలగడ్డ (న్యాయ వారసుల ద్వారా ప్రాతినిథ్యం వహించబడినది (రుణగ్రహీత) ప్రసాద్ జొన్నలగడ్డ (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 18,77,744.00 | **ఐటం నెం.1:** మణికొండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా ఉంగుటూరు మండలం, కంకిపాడు సబ్‌రిజిస్ట్రీ, క్రిష్ణాజిల్లా వద్ద ఆర్.ఎస్.నెం. 723/2 లో (నిర్మిత విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ 1025 చ.అ.లు., మొదటి అంతస్తు 1025 చ.అ.లు) గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు ఆర్.సి.సి. భవనం, అసెస్మెంట్ నెం.142, డి.నెం. 2-13 కలిగిన 104 చ.గ.లు లేదా 86.95 చ.మీ.ల విస్తీర్ణంగల స్థలము. **సరిహద్దులు: తూర్పు:** ఏనేని విజయ ఆస్తి, **పడమర:** ఎలమంచిలి అంకినీడు ఆస్తి, **ఉత్తరం:** సూరెడ్డి నాగయ్య ఆస్తి, మరియు **దక్షిణం:** 112 గజముల వెడల్పు త్రోవ మార్గము. **ఐటం నెం.2:** మణికొండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా ఉంగుటూరు మండలం, కంకిపాడు సబ్‌రిజిస్ట్రీ, క్రిష్ణాజిల్లా వద్ద ఆర్.ఎస్.నెం. 723/2 లో 187 చ.గ.లు లేదా 156.35 చ.మీ.ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము, **సరిహద్దులు: తూర్పు:** వేమూరు రామమోహన్ రావు ఆస్తి, **పడమర:** ఎలమంచిలి అంకినీడు ఆస్తి మరియు ఐటం నెం.3, **ఉత్తరం:** ఐటం నెం.1, మరియు **దక్షిణం:** వెర్మూరు రామమోహన్ రావు ఆస్తి. **ఐటం నెం.3:** మణికొండ గ్రామం మరియు గ్రామ పంచాయతీ ఏరియా ఉంగుటూరు మండలం, కంకిపాడు సబ్‌రిజిస్ట్రీ, క్రిష్ణాజిల్లా వద్ద ఆర్.ఎస్.నెం. 723/2 లో 29 చ.గ.లు లేదా 24.24 చ.మీ.ల విస్తీర్ణంగల ఖాళీ స్థలము, **సరిహద్దులు: తూర్పు:** ఐటం నెం.2, **పడమర:** నార్ని భూషళ్ళ మొదలగు వారి యొక్క త్రోవ మార్గము, **ఉత్తరం:** ఎలమంచిలి అంకినీడు యొక్క ఆస్తి మరియు **దక్షిణం:** వేమూరు రామమోహన్ రావు యొక్క ఆస్తి. |

ఒకవేళ సదరు **రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్క్‌తో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్‌ఎఫ్‌ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

ప్రదేశం : మచిలీపట్నం మరియు విజయవాడ — సం/- అధీకృత అధికారి
తేది : 16-01-2025 — ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511766 | యర్రగుంట శ్రీ లక్ష్మి భర్త బ్రహ్మారెడ్డి | తండ్రి అంకిరెడ్డి | 74 8 3 , జె డి టవర్స్, పటమట, జె డి నగర్, విజయవాడ (అర్బన్), కృష్ణా, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -520010 | 29-05-2024 | 62,255.57 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్